క్లుప్తంగా

బీజేపీ పట్టణ కమిటీ ఎన్నిక

మోత్కూరు : మోత్కూరు పట్టణ బీజేపీ కమిటీని సోమవారం పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ ప్రధాన కార్యదర్శులుగా చేకూరి మల్లేష్, ఆరె శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మరాఠి అంజయ్య, ముత్తినేని తిరుమలేష్, కార్యదర్శులుగా కందుకూరి ప్రకాష్, బీసు మధు, మామిడాల యాకేష్, సోషల్ మీడియా కన్వీనర్‌గా దశరథను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా అన్నెపు సత్యనారాయణ, నెల్లికొండ మత్స్యగిరి, గొడుగు చంద్రమౌళి, పాల్కం శివ, బత్తుల యాదగిరి, యువమోర్చా పట్టణ అధ్యక్షులుగా దంతూరి భాను, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులుగా ఎడ్ల రాము, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులుగా మాసిరెడ్డి, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలిగా దేశబోయిన రమణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీకి పరిశీలకులుగా జిల్లా నాయకులు కొణతం నాగార్జున్‌రెడ్డి, దొంతి నరసింహారెడ్డి, గౌరు శ్రీనివాస్‌లు వ్యవహరించారు.

బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కమిటీ సభ్యుడిగా వెంకటేష్



రామన్నపేట : బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా కమిటీ సభ్యుడిగా ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన కొడారి వెంకటేష్‌ను నియమిస్తూ ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్‌రెడ్డిలు సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

28నుంచి రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో పోచంపల్లి పద్మశాలీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28 నుంచి రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు గంజి యుగేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొనే టీమ్‌లు ఈ నెల 27లోపు 991 2818556, 9010766130 నంబర్లను సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు. టోర్నమెంట్‌లో విజేతలకు మొదటి బహుమతి రూ.25వేలు, ద్వితీయ బహుమతి రూ.12వేల నగదుతో పాటు షీల్డ్‌లను అందజేస్తామన్నారు.

అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

మోత్కూరు : మోత్కూరు మండలం ముశిపట్ల గ్రామంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి గుట్ట మీద గల అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంగడీ బజార్‌లో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న స్నేహితులు

మోత్కూరు : మండలంలోని అనాజీపురం గ్రామానికి చెందిన ఐల నర్సయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1991–92 బ్యాచ్ విద్యార్థులు సోమవారం రూ.50 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు అభినయ శ్రీనివాస్, బత్తిని రామకృష్ణ, గూడ గణేష్, ఆవుల వెంకటేశ్వర్లు, ముత్తినేని తిరుమలేష్, రామచంద్రు, నోముల వెంకన్న, నరసింహ, చల్లా వెంకట్‌రెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

ఘనంగా నీలకంఠ రామస్వామి రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

మర్రిగూడ: మండలంలోని శివన్నగూడలో శ్రీ నీలకంఠ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ రాపోలు యాదగిరి, చిట్యాల రంగారెడ్డి, దేవాదాయ అధికారి జల్లపల్లి జయరామయ్య, మాజీ సర్పంచ్‌లు చిట్యాల సబితయాదగిరిరెడ్డి, చెరుకు లింగంగౌడ్, నాయకులు ముడిగ నర్సింహయాదవ్, మోర నర్సింహాముదిరాజ్, ఊరె భూపతయ్య, నక్క యాదగిరి, పాపాచారి, చంద్రయ్య, వెంకటయ్య, నర్సింహ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన హోలీ సంబరాలు

భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలతో పాటు చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం, రామన్నపేట, మోత్కూరు, అడ్డగూడూరు మండలాల్లో సోమవారం హోలీ వేడుకలు అంబరాన్నంటాయి. యువకులు, మహిళలు, చిన్నారులు, పెద్దలు కేరింతలు కొడుతూ రంగులు చల్లుకున్నారు. కాలనీల్లోని ప్రధాన కూడళ్ల వద్దకు కాలనీవాసులు చేరుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు, యువత, స్నేహితుల వద్దకు వెళ్లి రంగులు చల్లారు.

– సాక్షి నెట్‌వర్క్



భువనగిరిటౌన్ : హోలీ వేడుకలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు



భూదాన్‌పోచంపల్లి : హోలీ వేడుకల్లో పాల్గొన్న 101 యూత్ సభ్యులు



భువనగిరిలో జరిగిన హోలీ వేడుకలో పాల్గొన్న బీజేపీ నాయకులు



భువనగిరిలోని న్యూ రాంనగర్‌లో రంగులు చల్లుకుంటున్న మహిళలు



భువనగిరిటౌన్ : రంగులు చల్లుకుంటున్న చిన్నారులు



భువనగిరిలో రంగులు చల్లుకుంటున్న నాయకులు



భూదాన్‌పోచంపల్లి : హోలీ వేడుకల్లో నేతాజీ యూత్ సభ్యులు



చౌటుప్పల్ : హోలీ వేడుకల్లో పోలీసులు, యువకులు, చిన్నారులు



మోత్కూరు : రంగులు చల్లుకుంటున్న చిన్నారులు



చౌటుప్పల్ : ఉట్టి కొడుతున్న చిన్నారి



యాదగిరిగుట్ట : హోలీ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, చిన్నారులు



భువనగిరిలో రంగులు చల్లుకుంటున్న యువకులు



బొమ్మలరామారంలో..



చౌటుప్పల్‌లో..



యాదగిరిగుట్ట రూరల్: వంగపల్లిలో రంగులు పూసుకుంటున్న యువకులు



సంస్థాన్ నారాయణపురం : కేరింతలు కొడుతున్న యువకులు



ఆత్మకూరు(ఎం) : రంగులు పూసుకుంటున్న మహిళలు



వలిగొండ : రంగులు చల్లుకుంటున్న యువకులు



భూదాన్‌పోచంపల్లి : రంగులు చల్లుకుంటున్న అసోసియేషన్ నాయకులు



మోటకొండూర్ : రంగులు చల్లుకుంటున్న మహిళలు



భువనగిరిలో హోలీ వేడుకలో పాల్గొన్న సీపీఎం, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు



ఆలేరురూరల్ : మంతపురిలో..



గుండాల : మాసాన్‌పల్లిలో హోలీ సంబరాలు జరుపుకుంటున్న ఉపాధిహామీ కూలీలు



బొమ్మలరామారం : నాగినేనిపల్లిలో..



అడ్డగూడూరులో ..



రామన్నపేట : హోలీ వేడుకల్లో పాల్గొన్న వైస్ ఎంపీపీ ఉపేందర్, నాయకులు



ఆత్మకూరు(ఎం)లో..

మత సామరస్యానికి ప్రతీక హోలీ : ప్రభుత్వ విప్



హోలీ సంబరాల్లో పాల్గొన్న బీర్ల అయిలయ్య

తుర్కపల్లి: మత సామరస్యానికి ప్రతీక హోలీ అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం మండలంలోని నాగాయపల్లి గ్రామంలో నిర్వహించిన హోలీ వేడుకల్లో ఆయన పాల్గొని గిరిజనులతో కలిసి నృత్యాలు చేశారు. గిరిజన మహిళలతో కలిసి హోలీ జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్‌నాయక్, ఎంపీటీసీ సభ్యులు కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, మోహన్‌బాబునాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్‌రెడ్డి, మహిళ అధ్యక్షురాలు ఐనాల చైతన్యమహేందర్‌రెడ్డి, శెట్టయ్య, రఘు, బాలుయాదవ్, వెంకటేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

టెట్ ఫీజు తగ్గించాలి

భువనగిరి : టెట్ ఫీజు తగ్గించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం రాజు, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెట్ దరఖాస్తు ఫీజు పెంపుతో పేద, మధ్య తరగతి అభ్యర్థులపై ఆర్థిక భారం పడుతుందన్నారు. గతంలో రూ. 200ల నుంచి రూ. 300ల వరకు ఉండగా ప్రస్తుత ప్రభుత్వం రూ. 1000కి పెంచడం సరికాదన్నారు. టెట్ పరీక్ష సైతం రాష్ట్రంలో కేవలం 11 జిల్లాలో మాత్రమే నిర్వహించడంతో అభ్యర్థులకు దూరం పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో 7 లక్షల మంది నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకుని టెట్ ఫీజును తగ్గించాలని డిమాండ్ చేశారు.

అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యం

శాలిగౌరారం: దేశంలో అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యమని భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై శాలిగౌరారం బీజేపీ మండల కన్వీనర్ షేక్ సయ్యద్ ప్రచార కరపత్రాలను ముద్రించారు. ఈ కరపత్రాలను సోమవారం హైదరాబాద్‌లో బూర నర్సయ్యగౌడ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మూడోసారి బీజేపీ విజయం సాధించి నరేంద్రమోదీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. భువనగిరి పార్లమెంట్ స్థానంలో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య, మండల అధ్యక్షుడు జమ్ము రమేష్, షేక్ సయ్యద్, చాడ శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్



ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

భువనగిరి రూరల్ : మండలంలోని వీరవెల్లి గ్రామంలోని బీసీ కాలనీలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. చేతికి అందేవిధంగా ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో ఏక్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాంధోళన చెందుతున్నారు. పలుమార్లు వైర్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో నిప్పురవ్వలు ఎగసి పడుతున్నాయని సమీపంలోనే ఉన్న ఇళ్ల యజమానులు ఆందోళన చెందుతున్నారు. సమస్యను రూరల్ ఏఈకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు.

ట్రాన్స్‌కో ఏఈ వెంకటేశ్వర్లు వివరణ..

జనావాసాల మధ్య ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ తరలింపు కోసం షిఫ్టింగ్ ఎస్టిమేట్ డబ్బులు చెల్లించినట్లైతే ట్రాన్స్‌ఫార్మర్ తరలింపునకు చర్యలు తీసుకుంటాం. ఇళ్ల యజమానులు అభ్యంతరం తెలిపితే ఆ ప్రాంతంలో ట్రాన్సార్మర్ ఏర్పాటు చేయడం లేదు. ఎలాంటి అభ్యంతరాలు తెలపకుంటేనే ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తాం.

వైభవంగా రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



మోత్కూరు : కల్యాణ వేడుకలో తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. పురోహితుల వేద మంత్రోచ్ఛరణల మధ్యన శివ పార్వతుల కళ్యాణం లయనానందంగా జరిగింది. వేడుకల్లో టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి రూ.50 వేలను ఆలయ కమిటీ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహ రెడ్డి, వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, ప్రతినిధులు కారుపోతుల వెంకన్న, బుర్ర సంతు, మొరిగాల వెంకన్న, కోల శ్రీనివాస్, బీసు యాదగిరి, గునగంటి శ్రీధర్, బయ్యని రాజు, కోమటి మత్స్యగిరి, మర్రి ఆనందం, సీతయ్య, సజ్జనం మనోహర్, జనార్దన్, శివ, బందెల రవి తదితరులు పాల్గొన్నారు.



కల్యాణ మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహిస్తున్న చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నాయకులు

కనులపండువగా కల్యాణ మహోత్సవం



కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ తదితరులు



కల్యాణ మహోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి శ్రీ లక్ష్మీనారాయణస్వామి కల్యాణ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించా రు. ఉత్సవమూర్తులకు పట్టు వస్త్రాలను ధరింపజేసి, ముత్యాల తలంబ్రాలు పోసి మంగళవాయిద్యా లు, వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. అంతకుముందు శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయం నుంచి ఎదుర్కోలు ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. మున్సిపల్‌చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, భారత లవకుమార్, కౌన్సిలర్ మోటె రజిత రాజు, సామ మధుసూధన్‌రెడ్డి, అంకం మురళి, కుడికాల సృజన తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అంకం వినోద్, ధర్మకర్తలు మోటె మహేష్, చేరాల సుధీర్, వేశాల మురళి, కూరపాటి బాబు, నాగయ్య, జి. సుభాష్, పెద్దల ముత్యాలు, రాములు, బాలాజీ, పానమోని కావ్య, వంగూరి బాలకృష్ణ, పాపని ముత్యాలు, వెంకటేశం, శివకుమార్, జినుకల కుమార్, మూశం శ్రీను, చెరుకు శ్రీకాంత్, జినుకల శ్రీకాంత్, బోడ సత్యనారాయణ, గణేశ్, చేరాల శ్రీకాంత్, మహేందర్‌రెడ్డి, చేరాల మహేందర్ పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.